# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 8 ఆగస్టు 2025 | ■ 12 పేజీలు




12

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



10

# చెరువుకు.. చేరని చేప.!

- చేపపిల్లల పంపిణీపై నీలినీడలు ■ సీజన్ ప్రారంభమై రెండు నెలలు
- అదును దాటుతున్నా పట్టించుకోని అధికారులు
- నేటికీ పూర్తికాని చేప పిల్లల టెండర్ల ప్రక్రియ
- చేప పిల్లల సరఫరాకు ముందుకు రాని గుత్తేదార్లు
- గతేడాది కూడా అంతంతే.. ఈ యేడాది ఊసేలేదు..
- భారీ వర్షాలతో నీటితో కళకళలాడుతున్న వాగులు
- ఆందోళనలో మత్స్యకార కుటుంబాలు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

వానకాలం ప్రారంభమై రెండు నెలలు అవుతున్నది. మత్స్యకారుల ఉపాధి కల్పనలో భాగంగా ఉచితంగా అందించే చేప పిల్లల పంపిణీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసింది. చేపలు పట్టడానికి వలలు, ఇతర సామగ్రి, మార్కెటింగ్ కోసం ఫోర్, టూ వీల్లర్స్‌ను అందజేసింది. చెరువులు, ప్రాజెక్టుల్లో చేపలు పెంచుతూ వారు ఉపాధి పొందారు. కుల వృత్తులకు ప్రోత్సాహం అందించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఉపాధి లేకుండా పోతున్నది. మత్స్యకారులు ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేస్తోంది.. చెరువులు, కుంటల్లో పెంచి వాటి ద్వారాత మత్స్యకారులు ఉపాధి పొందాలనేది ప్రభుత్వ లక్ష్యం.. అయితే లక్ష్యం ఉన్నతంగానే ఉన్నా.. అమలులో ఏర్పడుతున్న జాప్యం మత్స్యకారుల పాలిట శాపంగా మారుతోంది. వర్షాకాలం సీజన్ దాదాపు ముగిసే సమయానికి ప్రభుత్వం ఉచిత చేపపిల్లలు అందిస్తుండటంతో అవి సరైన సైజు పెరగక మత్స్యకారులు నష్టపోతున్నారు. సకాలంలో అందిస్తే ఉపయోగకరంగా మత్స్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నారు. అసలే ఆలస్యం.. ఆపై చిన్న సైజు చేప పిల్లలు అందిస్తుండటంతో వాటిని తీసుకునేందుకు మత్స్యకారులు ఆసక్తి చూపడం లేదు. ఉచితం అనే ఒక్క కారణంగా బలవంతంగా తీసుకుని చెరువుల్లో విడుదల చేస్తున్నా మత్స్యకారులకు ఆశించిన లాభం దక్కడం లేదు.

## ప్రజలకు వైద్యం అందాలంటే.. సాహసం చేయాల్సిందే

■ వాగు దాటి వైద్య సేవలందించిన ఝరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది-5



## బాధ్యతలు స్వీకరించిన భైంసా, బెల్లంపల్లి సబ్ కలెక్టర్లు

■ మనోజ్ కుమార్, అజ్మీరా సంకేత్ కుమార్







10

## వేయని రోడ్డుకు బిల్లు.. ఖజానాకు చిల్లు

- చేయని పనికి రూ.7లక్షలు మంజూరు ■ సీసీ రోడ్డు వేయకుండానే బిల్లు మంజూరు
- ముథోల్ మండలం ఎడ్‌బిడ్‌లో మాయాజాలం ■ హుటాహుటిన పనులు ప్రారంభం
- కలెక్టర్ ఆదేశాలతో పనుల నిలిపి వేత ■ నకిలీ బిల్లుల వ్యవహారంలో ఏఈపై వేటు
- ఉత్తర్వులు జారీచేసిన కలెక్టర్ అభిలాష అభినవ్ ■ చర్యలు తీసుకోవాలని డిమాండ్

సర్పంచులు, కాంట్రాక్టర్లు ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేసి సంవత్సరాలు గడిచిపోతున్నా బిల్లులు రాక లబోదిబోమంటున్నారు. కొందరు అప్పులు చేసి బిల్లులు రాక ఆత్మహత్యలు సైతం చేసుకుంటున్నారు. అయితే ముథోల్ మండలం ఎడిడ్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరైన సీసీ రోడ్డు వేయకుండా బిల్లు మంజూరు చేసిన వైనం చర్చనీయాంశమైంది. పంచాయతీరాజ్ శాఖ ఏఈ తీరుపై సర్వత్రా విమర్శలున్నాయి. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అదే జరిగితే రాజకీయ సన్యాసం తీసుకుంటా

- డిసెంబర్ కల్లా ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వం క్లోజ్..
- రాహుల్ గాంధీ మెప్పు కోసమే మోడీపై విమర్శలు
- ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల ధర్నా అంతా 'స్థానిక' నాటకం
- దమ్ము, ధైర్యం ఉంటే తక్షణమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదు
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి



## రేషన్ కార్డుల పంపిణీలో ఉద్రిక్తత

12



- ఎమ్మెల్యే కోవ లక్ష్మికి కోపమొచ్చింది..
- బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్
- రేషన్‌కార్డుల పంపిణీలో బీఆర్ఎస్ పథకాలు ప్రస్తావించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి
- అడ్డుకున్న కాంగ్రెస్ నేత శ్యామ్ నాయక్
- శ్యామ్‌నాయక్‌పై బాటిల్ విసిరిన ఎమ్మెల్యే
- ఆసిఫాబాద్ పట్టణంలో ఘటన

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో గురువారం రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలను ప్రస్తావిస్తుండగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యాంనాయక్ కలుగజేసుకోవడంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం జరిగింది. కోపోద్రిక్తురాలైనా కోవ లక్ష్మి వాటర్ బాటిల్‌ను శ్యాం నాయక్‌పైకి విసిరింది. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. ఇరువర్గాల మధ్య అలజడి చెలరేగడంతో పోలీసులు శాంతింపజేసేందుకు ప్రయత్నించారు.



### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

- మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి...
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
- ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**దండేపల్లి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్సీని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సదుపాయాలపై రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

**మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి...**

విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. కర్ణపేటలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి చారించాలని ఆదేశించారు. అనంతరం లింగాపూర్ లోని ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహారం నాణ్యత, సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ద్వారక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అధికారులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

**గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి...**

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించాలని కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు.



లింగాపూర్ గ్రామంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రతి రోజు ఇంటింటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వనమహోత్సవం



కార్యక్రమం కొరకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని, సకాలంలో మొక్కలకు నీటిని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్...**

మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని, అలా నిర్మిస్తేనే బిల్లులు త్వరగా మంజూరు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### బుగ్గ దేవాలయంలో

## బెల్లంపల్లి సబ్ కలెక్టర్ పూజలు

**బెల్లంపల్లి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండలంలోని కన్నాల బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ సాయి మనోజ్ వరప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తన తల్లిదండ్రులతో బుగ్గ సందర్శించారు. ఈ సందర్భంగా పురాతన శివాలయం విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అర్చకులు శ్రీరాంభట్ల వేణుగోపాల శాస్త్రి, సతీష్ శర్మలు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి తాసిల్దార్ కృష్ణ,బుగ్గ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ మాసాడి శ్రీదేవి శ్రీరాములు, కన్నాల మాజీ సర్పంచ్ జిల్లపల్లి స్వరూప, ట్రస్ట్ సభ్యులు వెంకటస్వామి, మురుకూరి బాలకృష్ణ, భావన్లపల్లి భరత్ పాల్గొన్నారు.

## సింగరేణి సీపీఆర్వో ఎస్‌డిఎం సుభానికి జాతీయ స్థాయి పురస్కారం






**బెల్లంపల్లి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ హాల్లో బుధవారం జరిగిన నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఎడ్యుకేషన్ డే ఉత్సవంలో డా॥బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి ఈ అవార్డును ఎస్.డి.ఎం. సుభానికి అందజేసి సన్మానించారు. సింగరేణి సంస్థలోని 12 ఏరియాలలో ప్రజా సంబంధాలను పటిష్టంగా నిర్వహిస్తూ, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ కార్మికులను చైతన్యపరచడంలో, సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావడంలో ఎస్.డి.ఎం సుభాని సీపీఆర్వో హెూదాలో తమదైన పాత్రను పోషించారని కొనియాడారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ మాధ్యమాలైన కరపత్రాలు, పోస్టర్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్, వారం వారం సింగరేణి స్రవంతి వంటి అనేక కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిస్తూ ద్విముఖ కమ్యూనికేషన్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సీపీఆర్వో ఎస్.డి.ఎం సుభానికి బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశంలో బొగ్గు పరిశ్రమల్లో సింగరేణి సంస్థ ప్రజా సంబంధాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని, ప్రజా సంబంధాల విభాగంలో గల అన్ని రకాల మాధ్యమాలను సింగరేణి పబ్లిక్ రిలేషన్స్ శాఖ సమర్థంగా వినియోగిస్తూ వస్తోందని నిర్వాహకులు తెలిపారు. జాతీయ స్థాయిలో ఉత్తమ పిఆర్ మేనేజర్ అవార్డు రావడం పట్ల సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఎస్.డి.ఎం. సుభాని కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇది సింగరేణిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కార్మికులకే కాకుండా ప్రజలకు తెలియజేయడంలో సింగరేణి ప్రజా సంబంధాల శాఖ చేస్తున్న కృషికి లభించిన గుర్తింపు అని ప్రశంసించారు. కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజమ్ అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ (నిథమ్) డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట రమణ, పిఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అజిత్ పాఠక్, పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ పత్రిక ఎడిటర్ వై బాబ్జి, పిఆర్ఎస్ఐ హైదరాబాద్ ఛాప్టర్ అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువలో శిశువు పిండం కలకలం

**ముథోల్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

పట్టణ కేంద్రంలోని ఓ మురికి కాలువలో గురువారం శిశువు పిండం కనిపించడం కలకలం రేపింది. స్థానిక నర్సింహనగర్ కాలనీ ప్రాంతంలోని వేదం పాఠశాల పక్కన మురికి కాలువలో గుర్తు తెలియని వ్యక్తులు శిశవు పిండాన్ని మధ్యాహ్నం వేళ మురికి కాలువలో పడేసినట్లు తెలిసింది. అక్కడి నుంచి వెలుతున్న కొందరు వ్యక్తులు మురికి కాలువలోని పిండాన్ని గుర్తించడంతో ఈ ఘటన వెలుగు చూసింది. సంబంధిత సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో శిశువు పిండాన్ని బయటకు తీసి, ఏరియా ఆసుపత్రి పోస్టుమార్టంకు తరలించారు. శిశువు 5నుంచి 6నెలల వయసు ఉన్నట్లు తెలిసింది.

## అదే జరిగితే రాజకీయ సన్యాసం తీసుకుంటా.. ఎమ్మెల్యే ఏలేటి

**నిర్మల్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. దమ్ము, ధైర్యం ఉంటే రాష్ట్రంలో తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న ఆయన.. రాష్ట్రంలోని అన్ని జడ్పీలను గెలిచి చూపించాలి సవాల్ చేశారు. కాంగ్రెస్ అన్ని జడ్పీలను గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సంచలన ప్రకటన చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట రేవంత్ నాటకాలు ఆపాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గురించి మాట్లాడే అర్హత రేవంత్, రాహుల్ ఇద్దరికీ లేదని అన్నారు.



మోడీని ప్రధాని పదవి నుంచి దింపేయడం రాహుల్, సోనియా వల్లే కాలేదు.. ఇక రేవంత్ రెడ్డి సామర్థ్యం ఎంతో చూసుకోవాలని చెప్పారు. అంతేకాదు.. ఈ జన్మలో రాహుల్ గాంధీ ప్రధాని కాలేడని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## బోరుకు మరమ్మతులు

**జన్నారం, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మండలంలోని పోన్కల్ గ్రామ ఈవో రాహుల్ తెలిపారు. గురువారంపోన్కల్ అనుబంధపాత పుట్టిగూడా గ్రామంలో పాడైన బోరును పంచాయతీ కార్మికులతో బాగు చేయించారు. ప్రజలకు సురక్షిత నీరు అందించే ప్రయత్నంలో భాగంగా బోరుకు మరమ్మతులు చేయించినట్లు చెప్పారు.





# నిరుద్యోగులను విస్మరించిన మంత్రి వివేక్

**స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి..**
**బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,**
**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్.. పట్టణంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఆవిష్కరణ..**

**మందమర్రి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించడానికి ప్రొఫెసర్ జయశంకర్ విశేష కృషి చేశారని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి దిశా నిర్దేశం చేస్తూ, తెలంగాణ ఆవిర్భావా నికి, రాష్ట్ర అభివృద్ధికి తన జీవితకాలం సేవలు అందించారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ, కవి దేశపతి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో తన వంతు పాత్ర పోషించి, ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో సదా స్మరణీయుడని తెలిపారు. చిన్నతనం నుండి ప్రశ్నించడం అలవాటుగా చేసుకుని, తెలంగాణ ప్రజల హక్కులను కాపాడేందుకు, నీరు, నిధులు, నియామకా లలో అసమానతలు తొలగించేందుకు, ప్రజలను చైతన్య పరిచేందుకు అనేక పుస్తకాలు రచించారని, తన రచనలతో గ్రామ గ్రామాన తెలంగాణ వాదాన్ని తీసుకెళ్లడంలో ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వివేక్ ప్రారంభోత్సవాలు చేస్తూ, అభివతృద్ధి పనులు చేస్తున్నామని చాటింపు వేసుకుంటున్నారని ఆరోపించారు. నిరుపేదలకు దక్కాల్సిన ఇందిరమ్మ ఇళ్ళను కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు, కమీషన్ ఇచ్చిన వారికి కేటాయిస్తున్నార న్నారు. సింగరేణి కార్మికుల కుటుంబాలను కాపాడాలని, కారుణ్య నియామకాలు తిరిగి కేసీఆర్ ప్రభుత్వం తీసుకువస్తే, కాంగ్రెస్ ప్రభుత్వంలో డబ్బులు చెల్లించిన వారిని అన్ఫిట్ చేస్తూ, ఉద్యోగాలు ఇస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఎన్నికల సమయంలో 45,000 ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి, అధికారం చేపట్టిన తర్వాత నిరుద్యోగులను విస్మరించి, తన కుమారునికి ఎంపీ కొలువు, అన్న కు ఎమ్మెల్యే కొలువు, తనకు మంత్రి ఉద్యోగాలు సంపాదించారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, 1995లో ఐపీఎస్ సెలెక్ట్ అయ్యి డీఎస్పి హెూదాలో తొలిసారిగా బెల్లంపల్లి, మందమర్రి ఏరియాలో విధులు నిర్వహించానని గుర్తు చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా ఉన్న కోల్ బెల్ట్ ఏరియాలోని కుటుంబాలతో తనకు విడదీయలేని బంధం ఉందని తెలిపారు. నూతనంగా విధులు చేపట్టిన తనకు ఈ ప్రాంతంలోని సీఐ, ఎస్ఐ ల నుండి విధులు ఎలా నిర్వ హించాలో నేర్చుకున్నాన న్నారు. కేసీఆర్ కు నమ్మిన బంటుగా ఉంటూ, చెన్నూరు నియోజకవర్గానికి వేల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి, అభివృద్ధి చేసిన ఘనత బాల్క సుమన్ సొంతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్, టిబిజికేఎస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి

**జన్నారం, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
పొదుపును అలవాటుగా మార్చుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ కృష్ణ, జన్నా రం బ్రాంచ్ మేనేజర్ సచిన్ సూచించారు. జన్నారం లోని మురిమడుగులో జన సురక్ష, ఆర్థిక అక్షరాస్యతపై జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

బ్యాంకులు ప్రజల మేలు కోసం పనిచేస్తున్నాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. మహిళా సంఘాల గ్రూపు సభ్యులు ప్రతినెల వారు కట్టవలసిన డబ్బులు జమ చేయాలన్నా రు. ప్రతి ఒక్కరు ఆన్‌లైన్ సేవలను వినియోగిం చుకోవాల న్నారు. బ్యాంకు ద్వారా వచ్చే ఓటీపీలు ఇతర ఏటీఎం పిన్ నెంబర్లు ఎవరికి చూపించకూడదన్నారు చెప్పకూడదన్నారు. సైబర్ క్రైమ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి అనుమానాలు ఉన్న నేరుగా బ్యాంకుకు వచ్చి సంప్రదించాలని సూచిం చారు. ప్రజలు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ గృహాలు అందేలా కృషి

### సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**కన్నెపల్లి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ గృహాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు అన్నారు. గురువారం కన్నెపల్లి మండలంలోని మాడవెల్లి, సాలిగాం గ్రామాలలో ఆయన పర్యటించారు. ఇంది రమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి మంజూరు చేసిన ధ్రువీ కరణ పత్రాలను ఆయన అందజేశారు. అనంతరం గ్రామంలో నాయకులతో కలిసి పాల్వాయి హరీష్ బాబు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, బెల్లంపల్లి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరపు వెంకట నర్సింగరావు, కన్నెపల్లి, భీమిని మండలాల అధ్యక్షులు



పప్పుల రామాంజనేయ, లక్ష్మీనారాయణ, మాజీ మండల ఉపాధ్యక్షులు రాకేష్, బెల్లంపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఏల్పుల రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కోసినిలో ఘనంగా చేనేత దినోత్సవం

**కాగజ్‌నగర్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ మండలం కోసిని గ్రామంలోని బెజ్జూర్ చేనేత సహకార సంఘంలో గురువారం ప్రపంచ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చేనేత కార్మికులకు నూలు పోగు దండలు వేసి సత్కరించారు. అనంతరం చేనేత వస్త్రాలు ధరించాలి.. చేనేత కార్మికులను ప్రోత్సహించాలని నినాదాలు చేస్తూ కార్మికుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సింధం చంద్రయ్య ,రాపెల్లి సదానందం, గుల్లపెల్లి నాగేశ్వరరావు, గడదాసు మల్లయ్య, వడ్నాల వెంకన్న,నూతి సుదర్శన్, మామిడాల రామకృష్ణ, కొంపల్లి సుదర్శన్,అల్లి గురువయ్య,దండే భీమయ్య, నులిగొండ సత్యనారాయణ, తౌటం చంద్రమౌళి,భోగ వెంకటేశం చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





## సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**మామడ, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
మామడ మండలం కమల్ కోట్ గ్రామంలో రూ.5 లక్షలతో యాదవ సంఘ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం భూమి పూజ చేసారు. అనంతరం సంఘ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. తిరుమల్ నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చుకునేందుకు విచ్చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మండల నాయకులు బాపు రెడ్డి, రాజారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుధీర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జాలం సింగ్, రమణ, సూరితో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ బిఎ, బి.ఎడ్‌లో స్పాట్ ప్రవేశాలకు అవకాశం

**లక్షెట్టిపేట, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేటలో నాలుగేళ్ల సమీకృత(ఇంటిగ్రేటెడ్) బి.ఏ. బి. ఎడ్. కోర్సులో ప్రవేశాల కొసం స్పాట్ అడ్మిషన్ చేబడుతున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డా సంతోష్ మహాత్మా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష ఎన్టిఏ-2025 హాజరై ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఎవరైనా 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేటలో బి.ఏ బి.ఈడి ప్రవేశం కోసం ఆగస్ట్ 8వ తేదీన మధ్యహ్నం ఒంటి గంట లోపు కళాశాల వెబ్ సైట్ లో పెట్టిన గూగుల్ ఫామ్ ద్వార దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి అదే రోజు సాయంత్రం ఎంపికైన విద్యార్థుల జాబితా కాలేజీ వెబ్ సైట్ లో ప్రకటించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 97032 67391 ఫోన్ నెంబర్‌లో ప్రిన్సిపాల్‌ను, ఐ.టి.ఏ.పి. కో ఆర్డినేటర్ 99128 52567 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

## ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరం

**ఆసిఫాబాద్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరమని మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ దబ్బేట రాజు అన్నారు. ప్లాస్టిక్ నివారణ, వినియో గంతో కలిగే నష్టాలపై గురువారం జిల్లా కేంద్రంలో పలు కిరాణ దుకాణాలు, హెూటళ్ల యజమానులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎక్కడైనా వ్యాపార సముదాయాల్లో ప్లాస్టిక్ ను వినియోగిస్తే వాటిని సీజ్ చేయడంతో పాటు, జరిమానాలను విధించనున్నట్లు తెలి పారు. వర్షాకాలంలో పరిశుభ్రత పాటించాలని సూచిం చారు. టిఫిన్ సెంటర్లలో ఎప్పటికప్పుడు ఫ్రెష్ అయిల్ వాడా లని సూచించారు. కిరాణా, హెూటల్ యజమానులు తప్ప కుండా నిబంధనలను పాటించాలని లేని పక్షంలో చట్టప రంగా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. నిత్యం తనిఖీ నిర్వహించడం జరుగుతుందని ప్లాస్టిక్ వాడితే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్రీకాంత్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.





## శవరాజకీయాలు సిగ్గుచేటు

**బెల్లంపల్లి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

ఇటీవల గుండెపోటుతో మరణించిన తహసీల్దార్ జ్యోతి సంఘటనను శవరాజకీయంగా మార్చడం సిగ్గుచేటని నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు మల్లేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు విషాద సంఘటనను రాజకీయ లబ్ధికి వాడుకుంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో అధికారులపై నాయకులు అనేక బేధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. అప్పటి తాసిల్దార్ సత్యనారాయణపై ఒత్తిడి చేసి తప్పుడు కుల దృవీకరణ పత్రం ఆధారంగా రంగురామా గౌడ్ పై అట్రాసిటీ కేసు పెట్టారని దీంతో ఆయన కలెక్టర్ కార్యాలయంలో పురుగుల మందు తాగి మృతి చెందారని గుర్తు చేశారు. గతంలో తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసే సిబ్బందిపై ఒత్తిడి తీసుకువచ్చి తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు సృష్టించి అధికారులపై కేసులు కావడానికి కారణమయ్యారని ఆరోపించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక శవరాజకీయాలకు దిగుతున్నారని ఆరోపించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ ప్రజల మనిషని, ఎక్కడ భూకబ్జాలకు తావు ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ నాయకుల పై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

### రాజకీయ లబ్ధి కోసమే

## కాంగ్రెస్ పార్టీ ధర్నా



**నిర్మల్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో కొత్త డ్రామాకు తెరలేపిందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ ఆరోపించారు. గురువారం నిర్మల్ లో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన బీసీ ధర్నా కాదని అది కాంగ్రెస్ పార్టీ ధర్నా అని ఎద్దేవా చేశారు. బీసీల రిజర్వేషన్ల విషయాల్లో కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీ ముసలి కన్నీరు కారుస్తున్నాయని ఆరోపించారు. బీసీలపై ఏమాత్రం గౌరవమున్న రాష్ట్ర మంత్రివర్గంలో జనాభా ప్రతిపదికన బీసీలకు అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మైనార్టీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**బెల్లంపల్లి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మైనార్టీ కళాశాలలో గురువారం ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో నూతనంగా చేరిన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి కళాశాలకి ఆహ్వానించారు. అనంతరం అట్టహాసంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండి నీలు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లి వివాహేతర సంబంధం.. మనస్తాపంతో కొడుకు ఆత్మహత్య





**పలుమార్లు మందలించినా వినని తల్లి**
**కొడుకు మృతదేహంతో బంధువుల ధర్నా**
**కోపంతో ఇంటికి నిప్పు**
**మంచిర్యాల జిల్లా ఆవుడం గ్రామంలో ఉద్రిక్తత**
**బెల్లంపల్లి ఏసిపి ఆధ్వర్యంలో గ్రామంలో బందోబస్తు..**

**నెన్నల, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలోని ఆవుడం గ్రామంలో గురువారం వివాహిత నేర్పిన అక్రమ సంబంధం వ్యవహారం ఆమె 20 ఏళ్ల కుమారున్ని బలి తీసుకుంది. ఈ సంఘటన స్థానికంగా వివాదాస్పదమైంది. గ్రామానికి చెందిన ఒక వివాహిత అదే గ్రామంలోని ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న మంగళి తిరుపతి అనే వ్యక్తితో కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తుంది. తిరుపతితో వివాహేతర సంబంధం మానుకోవాలని సదరు వివాహిత కొడుకు దురికి అనిల్(20) అనేక సార్లు మందలించినప్పటికీ ఆమె ప్రవర్తనలో మార్పు రాలేదు. దీంతో కొడుకు అనిల్ తీవ్ర మనస్థాపానికి గురై గురువారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో కోపోద్రిక్తులైన మృతుని తండ్రి బాపు, అతని కుటుంబ సభ్యులు అనిల్ మృతదేహాన్ని ఆటో డ్రైవర్ మంగళ తిరుపతి ఇంటి ఎదుట ఉంచి ఆందోళనకు దిగారు. ఈ సంఘటన గ్రామంలో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. మృతుని బంధువులు ఆగ్రహంతో మంగలి తిరుపతి ఇంట్లోకి వెళ్లి ఇంటికి నిప్పు పెట్టారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకోవడం తెలుసుకున్న బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ హుటాహుటిన పోలీసులతో ఆవుడం గ్రామానికి చేరుకుని మృతి చెందిన అనిల్ బంధువులను శాంతింపజేశారు. అనిల్ మృతికి గల కారణాలను గ్రామస్తులతో పాటు, మృతుని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. వివాహిత నెరిపిన అక్రమ సంబంధం వ్యవహారం ఇరు కుటుంబాల్లో చిచ్చు రేపింది.

## పశువులకు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోండి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

పశువులకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం లక్ష్మణచందా మండలం కనకాపూర్ గ్రామంలో నిర్వహించిన పశువుల టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పశువైద్యులతో కలెక్టర్ మాట్లాడి బ్లూ టంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువుల్లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యులను సంప్రదించాలని రైతులకు సూచించారు. టీకాల కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని, పశు రైతులు తమ పశువులకు విధిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అంబాజీ, ఎంపిడిఓ రాధా రాథోడ్, పశువైద్య అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



### మాజీ ఎమ్మెల్యే చిన్నయ్యపై

## అనుచిత వ్యాఖ్యలు అర్థరిహితం

**బెల్లంపల్లి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై మాలగురిజాల గ్రామానికి చెందిన గోమాస శ్రీకాంత్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర నేతకాని సంక్షేమసంఘం ఉపాధ్యక్షుడు కలాలి నరసయ్య,రాష్ట్ర కార్యదర్శి గొమాస రాజంలు ప్రకటించారు. గురువారం రోజు టేకులబస్తిలోని బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మాల గురజాల గ్రామానికి చెందిన గోమాస శ్రీకాంత్ బుధవారం రోజున గ్రామంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై అనుచిత వ్యాఖ్యలు అర్థరహితమని, సంబంధిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే పై వ్యాఖ్యలు చేసిన గొమాస శ్రీకాంత్ ఉద్యోగాల పేరుతో పలువురిని మోసం చేసినట్లు కలాలి నరసయ్య ఆరోపించారు. గోమాస శ్రీకాంత్ మాజీ ఎమ్మెల్యే చిన్నయ్యకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో అతని ఇంటి ముందు నిరసన కార్యక్రమం ను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కలాలి నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి గోమాస రాజం,నాయకులు గోమాస వినోద్, దుర్గం హరికృష్ణ,జాడి రమేష్,దుర్గం సురేష్, మాజీ ఎంపీపీ గుమాస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం ఏడాది పాలన విఫలం

### నల్ల బ్యాడ్జీలతో నిరసన - అన్యాయాలపై రాజీలేని పోరాటం - ఐఎన్టీయూసీ కేంద్రకమిటీ ఉపాధ్యక్షుడు సమ్మయ్య



**బెల్లంపల్లి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఎన్నికై ఏడది కాలంలో ఏఐటీయూసీ కార్మికుల హక్కుల సాధనలో పూర్తిగా విఫలమైందని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపల్లి సమ్మయ్య అన్నారు. ఏడాది కాలం గుర్తింపు సంఘం వైఫల్యానికి నిరసనగా సింగరేణి వ్యాప్తంగా ఐఎన్టీయూసీ సింగరేణి వ్యాప్తంగా తలపెట్టిన బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం శాంతిఖనిలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఏ చిన్న సమస్యను కూడా పరిష్కరించలేదని విమర్శించారు. కార్మికుల హక్కుల సాధన నుంచి వై తొలగిందని నేపథ్యంలో ప్రాతినిధ్య సంఘంగా ఐ ఎన్ టి యూసీ కార్మికుల పక్షాన నిలిచిందన్నారు. ఏఐటీయూసీ, టీబీజీకేఎస్ అక్రమ సంబంధంతో సింగరేణిలో గుర్తింపు పగ్గాలను ఏ ఐ టీయూసీ కైవసం చేసుకున్నదన్నారు. కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్న ఏఐటీయూ సి పాపంలో టీబీజీకే ఎస్ భాగం ఉందన్నారు. నల్లజర్ల బ్యాడ్జీల నిరసన కార్యక్రమం తర్వాత ఈనెల 14న సింగరేణి వ్యాప్తంగా జిఎం ఆఫీస్ ఎదుట ధర్నా చేపడతామన్నారు. అప్పటికి యజమాని స్పందించకపోతే 21న కార్పొరేట్ ఆఫీసును ముట్టడిస్తామని పేర్కొన్నారు. అప్పటికి యజమాన్యం దిగిరాకపోతే యజమాన్యం అనుసరిస్తున్న విధానాల పై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రావు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మంత్రులపై కూడా ఒత్తిడి పెంచుతామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కార సాధనకై ఐఎన్టియుసి గతం నుంచీ పోరాటం చేస్తున్నదనీ పేర్కొన్నారు. సింగరేణిలో మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలనీ, జులై 31న జరిగిన మెడికల్ బోర్డులో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఐఎన్టియుసి భావిస్తున్నదన్నారు. ఈ బోర్డును రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్మెన్ ఈపీ ఆపరేటర్లకు సర్ఫేస్ సూటబుల్ జాబ్ ఇవ్వాలన్నారు. సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుడి సంవత్సర జీవితంలో మూడు నెలలు ఇన్కం టాక్స్ కట్టడానికే సరిపోతున్నదని పేర్కొన్నారు. అధికారుల మాదిరిగా పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలన్నారు. ఏరియాలో చాలా క్వాటర్లు శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన క్వాటర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు నూతన బదిలీ విధానం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నందున ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలన్నారు. అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్మెన్ ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్ సూటబుల్ జాబ్ ఇవ్వాలన్నారు. వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు శంకర్రావు, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్ మనోజ్

**బెల్లంపల్లి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా నియమితులైన మనోజ్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. 2003 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి మనోజ్ సంగారెడ్డిలో ట్రైనీ కలెక్టర్‌గా పనిచేశారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఖమ్మం జిల్లా కొనిజల్ల మండలం అనంతరాం గ్రామంలో ఇనుకొండ ఈశ్వర సత్యసాయి దుర్గ మనోజ్ 1999లో జన్మించాడు. తండ్రి వెంకటేశ్వర్లు పోలీస్ శాఖలో పని చేస్తున్నాడు. తల్లి గంగాభవాని గృహిణి, కాగా అప్పటి ఉమ్మడి జిల్లా (మంచిర్యాల జిల్లా) తాండూరు మండలంలో సీఐగా వెంకటేశ్వర్లు పని చేశారు. దీంతో మనోజ్ విద్యాభ్యాసం విద్య భారతి పాఠశాలలో చేశాడు. 4,5 తరగతుల వరకు ఇక్కడే చదువుకున్నాడు. 2019లో వరంగల్ నిట్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశాడు. ఐఏఎస్ కావాలని చిరకాల వాంఛతో ఆయన 2022 ఐఏఎస్‌కు ఎంపికయ్యాడు. అంతకుముందు ఐఆర్‌ఎస్‌కు ఆయన ట్రైనింగ్ చేస్తున్న క్రమంలోనే 2022 ఐఏఎస్‌కు ఎంపికయ్యాడు. లాల్ బహదూర్ శాస్త్రి అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో ట్రైనింగ్ చేశాడు. 2024 నుంచి 25 వరకు మైసూర్‌లో శిక్షణ పూర్తి చేసి 2025లో సంగారెడ్డి ట్రైనీ కలెక్టర్‌గా పని చేశారు. అనంతరం బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా పూర్తిస్థాయి బాధ్యతలను చేపట్టారు. ఈ మేరకు సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛలందించి స్వాగతం పలికారు.

**కలెక్టర్‌ను కలిసిన బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్**
బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లోకలెక్టర్ కుమార్ దీపకు మర్యాద పూర్వకముగా కలిసి పూల మొక్కను అందజేశారు.



## భారీగా పెరిగిన బంగారం ధర

**ఆదిలాబాద్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
బంగారం ధరలు గురువారం భారీగా పెరిగాయి. ట్రంప్ సుంకాల ఎఫెక్ట్ కారణంగా మరోసారి బంగారం ధర భారీగా పెరిగింది. ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.1,02,620 కు చేరింది. పసిడి ధర ఒకేరోజు రూ.3,600కు పైగా పెరిగింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, బుధవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన ఈ విలువైన 10 గ్రాముల బంగారం ధర రూ.99,020 వద్ద ముగిసింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లోనూ 10 గ్రాములు రూ.1.03 లక్షలు పలుకుతోంది.



# ప్రజలకు వైద్యం అందాలంటే.. సాహసం చేయాల్సిందే



**నార్నూర్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలంలో వాగు సమీపంలోని గ్రామాలకు వెళ్లాలంటే స్థానికులతో పాటు ప్రభుత్వ ఉద్యోగస్తులకు సాహసం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ గ్రామ సమీపంలోని వాగుల్లో నిత్యం నీరు ప్రవహిస్తున్నది. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు వాగుల వద్ద నిరీక్షించాల్సి వస్తున్నది. ఇక్కడి గ్రామస్తుల పరిస్థితి ఆగమ్య గోచారంగా మారింది. అత్యవసర సమయంలో కనీసం అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. భారీ వర్షాలు కురిస్తే ప్రజలు బయట ప్రపంచానికి దూరంగా ఉంటారు. వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మలంగి పంచాయతీ పరిధిలోని బారికరావు గూడ గ్రామంలో గాదిగూడ మండలంలోని ఝరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వాగు దాటి గురువారం వైద్య సేవలు అందించారు. కనీసం ఆ గ్రామానికి వాహనం వెళ్లలేని పరిస్థితులలో కాలినడకన వెళ్లి వైద్య శిబిరం ఏర్పాటు చేసి స్థానికులకు వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ ఆడే సంజయ్, వైద్య సిబ్బంది చంద్రకళ, వినోద్, ఆశా కార్యకర్తలు ఆ కార్యకర్తలు మొత్తుబాయి, మోతుబాయి, లక్ష్మీబాయి ఉన్నారు.

# మంచిర్యాలను అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలి



**మంచిర్యాల, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాను నిరక్షరాస్యులు లేని అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అన్నారు. నవభారత సాక్షరత కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, విద్యాశాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస చారి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం ప్రత్యేకంగా 3 అంశాలతో ఉంటుందని, మొదటిది 15 సంవత్సరాలు దాటిన నిరక్షరాస్యులకు విద్యను అందించడం, రెండవది 10వ తరగతి, ఇంటర్ అనుత్తీర్ణులైన వారిని ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయడం, మూడవది సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యతా కార్యక్రమాలలో పాల్గొని సమాజంలో ఉన్న నిరక్షరాస్యతను నిర్మూలించవలసిన అవసరం ఉందని, ప్రతి మండలం నుండి ఇద్దరు రిసోర్స్ పర్సన్లు మండల కేంద్రంలో జరిగే శిక్షణలో పాల్గొని గ్రామస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 1971 నుండి వయోజన విద్యా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగా జిల్లాలోని 31 వేల 435 మంది నిరక్షరాస్యులను గుర్తించి వాలంటీర్ల ద్వారా చదువు చెప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, కమ్యూనిటీ మొబైల్ అధికారి చౌదరి, క్వాలిటీ కోఆర్డినేటర్స్ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

# సాంగ్వి పాఠశాలకు ఉపాధ్యాయురాలి కేటాయింపు



**కుభీర్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని సాంగ్విలో బుధవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 55 మంది విద్యార్థులకు ఒక్కరే టీచరు ఉండడంతో విద్యార్థుల చదువులు ఎలా కొనసాగుతాయని వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠశాలకు తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు బుధవారం మండల విద్యాధికారి సాంగ్వి గ్రామానికి చేరుకుని విద్యార్థుల తల్లిదండ్రులకు అడిషనల్ టీచర్‌ని పంపుతానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మెటర్నరీ లీవ్‌లో ఉన్న టీచర్ స్థానంలో మరో ఉపాధ్యాయురాలిని అలాట్ చేశారు. గురువారం సాంగ్విలోని పాఠశాలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు టీచర్‌ని పరిచయం చేశారు. తాత్కాలికంగా సమస్యను పరిష్కరించిన మండల విద్యాధికారి విజయకుమార్‌ను గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. మరో ఇద్దరు గ్రామానికి చెందిన విద్యావంతులను వాలంటీర్లుగా గ్రామస్తులే సమకూర్చుకున్నారు. మరో ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులను సాంగ్వి ప్రాథమిక పాఠశాలకు పోస్టింగులు మంజూరయ్యేలా తన వంతు కృషి చేస్తానని ఎంఈవో గ్రామస్తులకు తెలిపారు.



## నల్ల బ్యాడ్జీలతో ఐఎన్టీయూసీ శ్రేణుల నిరసన

**బెల్లంపల్లి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
సింగరేణి కార్మికుల సమస్యలపై సింగరేణి వ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలలో భాగంగా గురువారం బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి ఎదుట నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ మధు వినతి పత్రం అందజేశారు. ఆసుపత్రి కార్యదర్శి ఉమాదేవి ఏరియా కార్యదర్శి సోకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ కార్యదర్శి సంగెం ప్రకాశ్ రావు, ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ కార్య దర్శి మాసాది నారాయణ పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారనీ, గుర్తింపు సంఘం కార్మిక సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందన్నారు. అందుకే ఐఎన్టీయూసీ ఆ బాధ్యతను తీసుకున్నదని తెలిపారు. అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్ ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో వర్క్ షాప్ పిట్ కార్యదర్శి కందుల తిరుపతి, ఏరియా ఆసుపత్రి నాయకులు వినయ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, సిరికొండ శంకర్, శ్రీనివాస్ ఆడే శ్రీనివాస్ మహిళా నాయకురాల్లు భాగ్యలక్ష్మి, కృష్ణవేణి, చంద్రకళ పాల్గొన్నారు.

## 108 వాహనాన్ని తనిఖి చేసిన ఆడిట్ బృందం సభ్యులు

**బెల్లంపల్లి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి వంద పడకల దవాఖాన పరిధిలోని 108 వాహనాన్ని రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారి డాక్టర్ బాగేష్ నేతృత్వంలోని తనిఖీ బృందం గురువారం పరిశీలించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్, మంచిర్యాల కో ఆర్డినేటర్ బి. సంపత్ లు వాహనం పనితీరు, మెడిసిన్ స్టాక్, ట్రీట్మెంట్ వివరాలు, పరిశుభ్రత ప్రమాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.





# రేషన్‌కార్డుల పంపిణీలో రసాభాస

## ఎమ్మెల్యే అనిల్‌జాదవ్, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డిల మాటల యుద్ధం

## బీఆర్ఎస్, కాంగ్రెస్ తోపులాట - ఆదిలాబాద్ జిల్లా సుంకిడి గ్రామంలో ఘటన

**తలమడుగు, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం సుంకిడి గ్రామంలోని రైతు వేదికలో గురువారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా జరిగింది. బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్(బీఆర్ఎస్), డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి (కాంగ్రెస్), కలెక్టర్ రాజర్షిషా ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మ కమిటీ చైర్మన్ అశోక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని వివరించే ప్రయత్నం చేస్తూనే.. గత బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, అభివృద్ధి జరగలేదని వ్యాఖ్యానించారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆయన ప్రసంగాన్ని అడ్డుకుని పార్టీ గొప్పలు చెప్పుకునేందుకు ఇది కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కాదంటూ బీఆర్ఎస్ ఆందోళనకు దిగారు. దీంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బీఆర్ఎస్ కార్యకర్తలు తోసుకున్నారు. ఎమ్మెల్యే అనిల్‌జాదవ్, డీసీసీబీ చైర్మన్ భో జారెడ్డి మధ్య మాటల యుద్ధం నెలకొనడంతో ఉ ద్రిక్త వాతావరణం చో టుచేసుకుంది. కలెక్టర్ జోక్యంతో గొడవ సద్దుమణిగింది.





# ఆదివాసీ దినోత్సవం నిర్వహణకు అనుమతించాలి

**జైనూర్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
జైనూర్‌లో శనివారం ఆదివాసీ దినోత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావ్ డిమాండ్ చేశారు. స్థానిక మార్కెట్ కమిటీ యార్డులో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటా జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్ మండలాల పరిధిలోని ఆదివాసీలు జైనూర్‌లోనే ఆదివాసీ దినోత్సం నిర్వహిస్తున్నారని అన్నారు. దీంతో అనుమతి కోసం అధికారులకు దరఖాస్తు ఇస్తే ఇక్కడ కుదరదని చెబుతున్నారని చెప్పారు. ఒక వేళ నిర్వహిస్తే కేవలం 7,8 మంది మాత్రమే హాజరవ్వాలని సూచిస్తున్నారని తెలిపారు. అధికారులు స్పందించి జైనూర్‌లో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చేలా చూడాలని కోరారు. సమావేశంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మడావి మధురాజ్, ప్రధాన కార్యదర్శి ఆత్రం అర్జున్, సోషల్ మీడియా కన్వీనర్ జుగునాక ధర్మేందర్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు మడావి మనోహర్, నాయకులు నాగోరావ్, ఆత్రం మోతీరాం, ఆడ సోనేరావ్, ఆత్రం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్సి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాఖీ సంబరాలు

**కుభీర్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండలం పల్సి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురు వారం అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పం డుగ సంబరాలను ముందస్తుగా జరుపుకున్నారు. పాఠశాలకు చెందిన కొందరు విద్యార్థులు తమ ఇంటి వద్ద నుండి స్వయంగా రాఖీలను తయారు చేసుకుని తీసుకువచ్చారు. విద్యా ర్థులకు విద్యార్థినిలు రాఖీలు కట్టి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా రాఖీ పండుగ విశిష్టతను గురించి హెచ్ఎం దంతుల సురేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో సి అర్ పి బాలేరావు గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.త



# సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



**కుభీర్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు పదో తరగతిలోనే బీజం పడాలని జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం సట్ల గంగాధర్ అన్నారు. గురువారం మండల కేంద్రం కుభీర్ లోని ప్రభుత్వ జడ్పీ హైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. పదో తరగతి విద్యార్థుల జీవితాన్ని ఒక మలుపు తిప్పేందుకు తల్లిదండ్రులు తమ వంతు బాధ్యతగా పిల్లలను గైర్హాజర్ కాకుండా నిత్యం పాఠశాలకు పంపించాలని కోరారు. ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి పరీక్షలకు సన్నద్ధం చేస్తామని వివరించారు. మీ వంతు బాధ్యతగా పిల్లలకు పోషకాలతో కూడిన మంచి ఆహారం అందించడంతోపాటు వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థి లక్ష్యంతో ముందుకెళ్లేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పాఠశాలకు తమ పిల్లాడు వచ్చింది రానిది తమకు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు. ఇక్కడ ప్రైవేట్‌కు ధీటుగా అన్ని సబ్జెక్టులకు బోధించే ఉపాధ్యాయులు ఉన్నారని.. చదువుల విషయంలో తమ పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత హోంవర్క్ చేస్తున్నది లేనిది గమనించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చదివిస్తే మునుముందు ఎన్నో లాభాలు ఉన్నాయని.. ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతోపాటు గేమ్స్‌ను సాయంత్రం వేళలో కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వైశాలి, విద్యాభివృద్ధి కమిటీ సభ్యులు బోయిడి అభిషేక్, కందూరి చిన్న సాయినాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
జిల్లా వ్యాప్తంగా శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఉట్నూరు ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో గురువారం అదనపు కల్టెర్ దీపక్ తివారి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవితో కలిసి ఆదివాసీ సంఘాల నాయకులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనివారం జిల్లా వ్యాప్తంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం గోడ ప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు శ్రీనివాస్, అర్జు, మారుతి, నర్సింగరావు, సుధాకర్, భీంరావు, సంతోష్, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న తిమ్మాపూర్‌లో బీభత్సం సృష్టించిన గాలివాన

**భీమిని, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
భీమిని మండలంలోని చిన్న తిమ్మాపూర్ గ్రామంలో గురువారం సాయంత్రం వీచిన గాలివాన తీవ్ర బీభత్సాన్ని సృష్టించింది. పెద్ద ఎత్తున గాలితో కూడిన వర్షం రావడంతో గ్రామంలోని పలువురి ఇల్లు ధ్వంసమయ్యాయి. కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు ఇళ్లపై నేలకొరిగాయి. పలువురి ఇళ్లపై రేకులు లేచిపోయాయి. ఒక్కసారిగా వచ్చిన గాలివాన బీభత్సం గ్రామంలో భయోత్పాతాన్ని సృష్టించింది. అధికారులు సందర్శించి నష్టపోయిన ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.



# రేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే పాల్వాయి

**కాగజ్‌నగర్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
కాగజ్ నగర్ మండలంలోని వంజిరి రైతు వేదికలో ఈ రోజు నూతన రేషన్ కార్డులు 664 మందికి మరియు పాత రేషన్ కార్డులో మార్పులు చేర్పులు జరిగి మొత్తంగా 5099 నూతన లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ చాలా కాలంగా ప్రజలు ఎదురు చూస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని, ప్రజలందరూ రేషన్ కార్డును సద్వినియోగం చేసుకోవాలని, కేవలం ఆహార భద్రత కోసమే కాకుండా గుర్తింపు కార్డుగా, ఆరోగ్యశ్రీ తదితర సేవల కోసం అక్కరకు వస్తుందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఒక కిలో రేషన్ బియ్యంపై 29 రూపాయలు ఖర్చు పెడుతుందని, సన్న బియ్యం పథకం కూడా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఎమ్మార్వో మధుకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య, భాజపా మండల అధ్యక్షులు పుల్ల అశోక్ పాల్గొన్నవారు.





### మంచిర్యాలలో వందేభారత్

# రైలును నిలపాలి

**మంచిర్యాల, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల రైల్వే స్టేష న్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును నిలుపుదల చేయాలని ఎమ్మెల్సీ అం జిరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి, మున్సిపల్ మాజీ చర్మ న్ గాజుల ముకేష్‌గౌడ్ కోరారు. గురువారం సికింద్రాబాద్ రైల్ నిలయం లో రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవకు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ మంచిర్యాల రైల్వే స్టేషన్ ఎన్‌ఎస్‌జీ 3 కేటగిరిలో ఉం దని, ఏడాదికి 23 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వస్తుందన్నారు. మంచిర్యాల ప్రాంతం నుంచి 13 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణి స్తున్నా వందేభారత్, ఇతర రైళ్లు నిలపడం లేదన్నారు. జిల్లా నుంచి అనేక మంది వ్యాపారులు, విద్యార్థులు, ప్రజలు ఇతర ప్రాంతాలకు ప్రయాణి స్తుంటారన్నారు. మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో సికింద్రాబాద్-నాగ్‌పూర్ వందే భారత్ రైలును నిలుపుదల చేయాలని కోరారు. అలాగే మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల నుంచి వేల మంది తిరుపతికి వెళు తుంటారని, మంచిర్యా ల నుంచి తిరుపతికి రైలును నడపాలని కోరారు. చెన్నయ్ సెంట్రల్ భగ త్‌కి కోఠి రైలుకు మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో హాల్టింగ్ ఇవ్వాలన్నారు. మంచి ర్యాలలోని హమాలీవాడ రైల్వే గేట్ వద్ద ఫుడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని విన్నవించారు.

### అన్నా చెల్లెల అనుబంధానికి

# ప్రతీక రక్షాబంధన్



**జన్నారం, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని కలమడుగు జడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రధా నోపాధ్యాయులు కట్ట రాజమౌళి అన్నారు. గురువారం మండలంలోని కలమడుగు ఉన్నత పాఠశాలలో రక్షా బంధన్‌తో పాటు వృక్ష రక్షాబంధన్ నిర్వహించారు.. కు టుంబ బంధాలను పెంపొందించడానికి సోదర భావా న్ని పెంపొందించడానికి రక్షాబంధన్ ఏర్పాటు చేసి విద్యార్థులతో విద్యార్థులకు, చెట్లకు రాఖీలు కట్టించడం జరిగిందన్నారు. వృక్ష రక్షా బంధన్ నిర్వహించి ప్రతి ఒక్కరూ చెట్లను రక్షించాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. కా ర్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిడుగుపడి 7 మూగజీవాలు మృతి

**తిర్యాణి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణీ మండలం లోని కైరుగూడ. లక్ష్మీపూర్ గ్రామాల్లో గురువారం పిడుగు పడి 7 మూగజీవాలు మృతి చెందాయి. సమీ పంలోని అటవీ ప్రాంతంలో మేత కెళ్ళి సాయంత్రం తిరిగి వస్తుండగా ఒక్కసారిగా మెరుపులు ఉరుములతో కూడిన పిడుగు పశువుల మందపై పడింది. దీంతో అక్కడిక్కడే 7 మూగజీ వాలు మృతి చెందాయి. నైతం రఘు. సెడ్మక సముద్రం బాయి.ఆత్రం లింగారావు. వెడ్మ ప్రవీణ్. మడావి దినకర్. నైతం పొల్లు గిరిజన రైతుల మూగజీవాలు ఉన్నాయి.

# ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల ధర్నా అంతా నాటకం



**మరో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి** — నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**ముథోల్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చేపట్టిన ధర్నా అంతా ఊటకమని బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే మోడీని గద్దె దించుతామని హెచ్చరించిన సీఎం తాను సీఎం గద్దె దిగిపోకుండా పదవిని కాపాడుకోవాలని బిజెపి నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం భైంసా పట్టణంలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చే శారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని ఎవరు నమ్మే పరిస్థితి లేదని ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పేరుతో తన రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర పొందుతుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వే షన్ల కోసం ఢిల్లీలో ధర్నా చేయడం ఆశాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలపై ప్రేమ లేదని దాని వెనుక ముస్లిం మైనార్టీలకు 10 శాతం రిజర్వేషన్లు పెంచేం దుకు బీసీ రిజర్వేషన్లు వాడుకుంటున్నారని ఆరోపించారు. బీసీల ధర్నాలు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు పాల్గొనలేదని సీఎం సమాధానం చెప్పాలన్నారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ పాలనను ప్రజలు మెచ్చి మూడోసారి అధికార పగ్గాలు ఇచ్చారని ప్రధానిగా మోడీని గద్దె దించి పని రాహుల్ గాంధీ సోనియా గాంధీకి సాధ్యం కాలేదని ఈ రేవంత్ రెడ్డికి ఏం సాధ్యమవుతుంది అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఏ న్యాయం చేసిందో ప్రజలం దరికీ తెలుసా అని బీసీ కార్డు పేరుతో అమాయక ప్రజలను మోసం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి బీసీ కార్డు ఉద్యమం చేపట్టడం జరిగిందని ఆరోపించారు ఈ సమావేశంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అమ్మవారి సన్నిధిలో భైంసా సబ్ కలెక్టర్ పూజలు



**ముథోల్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని గురువారం భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర్ సంకేత్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర్ సంకేత్ కుమార్‌ను ఆలయ అర్చకులు అధికారులు మం గళ వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ చే ప్రత్యేక కుమార్చన పూజ జరిపించి హారతినిచ్చి ఆశీర్వదించారు. అమ్మ వారి విశిష్టత ఆలయ చరిత్రను సబ్ కలెక్టర్కు వివరించారు. ఆశీర్వచనం మండలంలో సబ్ కలెక్టర్ ను శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట ఆర్డీఓ కోమల్ రెడ్డి, తాహసీల్దార్ పవనచంద్ర, ఎస్సై శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అభిమన్యు, తదితరులు పాల్గొన్నారు.



### ప్రధాని మోదీని కలిసి

# ఆదిలాబాద్ ఎంపీ నగేష్

**ఆదిలాబాద్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని గురువారం కలిశారు. తెలంగాణ నేత కార్మికులు నేసిన ధోవతి, రుమాలును ప్రధానికి బహుకరించారు. ఈ సందర్భంగా తన నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి ప్రధానికి వివరించారు. ప్రధాని మోదీ తన మాటలను సావధానంగా ఆలకించారని ఎంపీ తెలిపారు.

### కలెక్టర్ అభిలాష అభినవ్‌ను

# కలిసిన భైంసా సబ్ కలెక్టర్



గురువారం భైంసా సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో పుష్పగుచ్ఛన్ని అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు ఇరువురు జిల్లా స్థితిగతులపై చర్చించారు.

### బైక్ అదుపుతప్పి

# ఒకరికి తీవ్ర గాయాలు

**బెజ్జూర్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

బైక్ అదుపుతప్పి కింద పడడంతో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం... బెజ్జూరు మండలం లంబడి గూడ గ్రామానికి చెందిన కుమ్మరి లింగయ్య బైక్ అదుపుతప్పి కిందపడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. చింతల మానేపల్లి మండలం రుద్రాపూర్ నుండి బెజ్జూర్ కు వస్తుండగా రుద్రాపూర్-ముంజంపల్లి మార్గమధ్యంలో బైక్ అదుపుతప్పి కింద పడిపోయాడు. క్షతగాత్రుడు లింగయ్య తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108లో బెజ్జూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ అంబులెన్స్‌లో కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు.





### పోస్ట్ మెట్రిక్ ఎస్సీ హాస్టల్

# ప్రారంభించిన ఎమ్మెల్యే

**కాగజ్‌నగర్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

కాగజ్ నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పోస్ట్ మెట్రిక్ ఎస్సీ హాస్టల్ ఫర్ బాయ్స్‌ను రిబ్బను కట్ చేసి ప్రారంభించిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. హాస్టల్ వలన ఇంటర్మీడియట్, డిగ్రీ పీజీ విద్యార్థులకు కాగజ్‌నగర్‌లో వసతి కల్పించడం సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థుల సంఖ్య పెరిగిన తర్వాత నూతన భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరి గింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ సజీవన్, సంబంధిత అధికారులు రాజశేఖర్, మనోహర్, మధుకర్, హసన్, కళ్యాణి, విజయలక్ష్మి, సత్యజిత్ మండల్, ప్రేమ్ కుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇన్‌స్టాగ్రాంలో అసభ్యకరమైన

# వీడియో పోస్ట్ చేసిన వ్యక్తి అరెస్ట్

**వేమనపల్లి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో సోషల్ మీడియా వేదిక ఇన్స్టాగ్రాంలో అసభ్యకరమైన వీడియోలు సరదా కోసం షేర్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈనెల 6వ తేదీన ఇంస్టాగ్రామ్ లో నీల్వాయికి చెందిన కొటారి పుత్రిక్ (20) అనే యువకుడు అసభ్యకరమైన వీడియోలను షేర్ చేసినందుకుగాను నీల్వాయి ఎస్ఐ సురేష్ సుమోటోగా కేసు నమోదు చేసి ఈరోజు అరెస్టు చేసినట్లు చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్ తెలిపారు సోషల్ మీడియాలలో ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా ఒక వ్యక్తిని కానీ, ఒక వర్గాన్ని, కానీ ఒక సామాజిక వ్యవస్థను కాని కించపరిచే విధంగా అసభ్యకరమైన వీడియోలు గాని, మెసేజ్ లు గాని ఒకరి నుండి మరొకరు షేర్ చేయడం వంటి చేస్తే అటువంటి వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రజలంతా సోషల్ మీడియాలో వచ్చే వీడియోలు మెసేజ్‌ల పట్ల అప్రమ త్తంగా ఉండాలని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ అన్నారు.

# సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం విఫలం

## సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ కృషి



**మందమర్రి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

సింగరేణి కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నప్పటికీ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కార్మిక సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్(ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందంర్ తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా ఐఎన్టియుసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా గురువారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన తెలిపి, సింగరేణి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఏరియాలోని కేకే 5గనిపై నిర్వహించిన ఆందోళన కార్యక్రమానికి యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై, ఆందోళనలో పాల్గొని గని మేనేజర్ శంభునాథ్ పాండే కు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా ఏరియా స్టోర్స్ లో యూనియన్ స్టోర్స్ పిట్ కార్యదర్శి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి, అనంతరం స్టోర్స్ ఇంచార్జ్ శశిధర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టియుసి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని గుర్తు చేశారు. మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలని, జూలై 31 జరిగిన మెడికల్ బోర్డులో కార్మికులకు అన్యాయం జరిగిందని, వెంటనే బోర్డును రద్దుచేసి, మరల నిర్వహించాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ లో అన్ ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్స్, ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలన్నారు. కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులకు చెల్లిస్తున్నట్లుగా పెర్క్స్ పై ఐటి కార్మికులకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు గత 18 నెలలుగా జరగలేదని, ప్రమాదాలు నివారణకై వెంటనే సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఏరియాలో చాలా క్వార్టర్లు శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన క్వార్టర్లు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. నూతన బదిలీ విధానంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మెరుగైన క్యాడర్స్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన పదోన్నతి పాలసీని తీసుకురావాలని కోరారు. ఏరియా ఆసుపత్రిలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రిఫరల్ సిస్టం మార్చాలని గని ప్రమాదాలకు గురైనప్పుడు యాక్సిడెంట్ గురైన కార్మికుని ముందుగా డిస్పెన్సరికి తీసుకువెళ్ళి తర్వాత ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లడం తర్వాత రిఫరల్ చేయడామ్ ద్వార సమయం వృధా అయ్యి విలువైన ప్రాణాలు కోల్పోతు న్నందున ప్రమాదం జరిగిన వెంటనే ఏరియా ఆసుపత్రికి పంపేల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ఆర్థిక సంవత్సరం 2024 25లో కార్మిక చచ్చిన లాభాల నుండి కార్మికుల 30% లాభాల వాటాను ప్రకటించాలని కోరారు. అదే విధంగా మారుపేర్ల సమస్యను పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. వివిధ కారణాల ఉద్యోగుల కోల్పోయిన డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం కల్పించాలన్నారు. విజిలెన్స్ విభాగంలో దాదాపు 3700 కేసులు పెండింగ్లో ఉన్న కార్మికుల తీవ్ర మనోసిక వేదన గురవుతుందని మెగా లోక్ అదాలత్ ఏర్పాటుచేసి అన్ని కేసులను ఒకేసారి పరిష్కరించలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృష్ట్యా అన్ని గనులు విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్లు రెస్టు రూమ్ లు ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు కార్మిక సమస్యల పరిష్కారా నికి కార్మిక వర్గం ఇదే స్పూర్తితో ఆగస్టు 14న నిర్వహించు జిఎం కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు హనుమండ్ల రాజేంద్రప్రసాద్, కృష్ణమోహన్, రాజు, కల్పన, నాగరాజు, నరేష్, రాజుకుమార్, రాజేందర్, జనార్ధన్, ఐలయ్య, సంపత్ రావు, రమేష్, రాకేష్, కృష్ణ, నవీన్, నరేందర్, రమేష్, నారాయణ, బైరి సత్యనారాయణ, రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# యోగాను ప్రపంచానికి చాటిన గొప్ప దేశం మనది

## ఎమ్మెల్యే పాయల్ శంకర్






**ఆదిలాబాద్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

యోగా ద్వారా భారతదేశ కీర్తిప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పడం జరిగిందని ఎమ్మె ల్యే పాయల్ శంకర్ అన్నారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే ఎన్నో లాభాలు ఉంటాయని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రంలోని ఓ గార్డెల్ గురువారం తెలంగాణ యోగసన స్పోరట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ల రాష్ట్ర స్థాయి 6వ యోగా పోటీలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన పలువురు చేసిన యోగ విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలను తొలిసారిగా ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో ప్రపంచ వ్యాప్తంగా యోగాను అధికారికంగా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. యోగాను ప్రతి ఒక్కరు సాధన చేయాలని, తద్వారా ఆరోగ్యం తో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్ రెడ్డి, యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకురాలు చిట్యాల సుహాసిని రెడ్డి, పలు జిల్లాల నుంచి వచ్చిన యోగా టీచర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ నాయకులూ ఖబడ్దార్

### మా జోలికొస్తే ఊరుకోం
### తరిమితరిమి కొట్టుతాం జాగ్రత్త
### బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవలక్ష్మి మాస్ వార్నింగ్

**ఆసిఫాబాద్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ నాయకులూ.. ఖబడ్దార్. మా జోలికొస్తే ఊరుకోం. తరిమితరిమి కొట్టుతామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవలక్ష్మి కాంగ్రెస్ ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇన్చార్జి శ్యాం నాయక్ని ఉద్దేశించి ఘాటుగా హెచ్చ రించారు. గురువారం ఆసిఫాబాద్ పట్టణంలోని జన్కా పూర్ రైతు వేధికలో రేషన్ కార్డుల పంపిణీలో ఇద్దరి మధ్య జరిగిన వాగ్వివాదం అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు ఆదివాసీ మహిళ ఎమ్మెల్యే పై మీ రౌడీయిజం చేయిస్తారని.. అధికారిక కార్యక్రమంలో ఎం మాటాడాలో తనకు తెలుసని.. కాంగ్రెస్ వాళ్లు నాకు చెప్పే అవసరం లేదన్నారు. ఎక్కడినుంచో వలస వచ్చి మా పై దౌర్జన్యాలు చేస్తావా.. ఇన్ని రోజులు ఎంవీఐగా ఉండి వాహనాలను దోపిడీ చేసిన నువ్వు..! ఇప్పుడు ఎమ్మెల్యే అయిజనాలను దొచుకోవాలని చురుస్తున్నాడు. ఈ జన్మలో నువ్వు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కావు అని ఎద్దేవా చేశారు. మహిళ ఎమ్మెల్యే నైనా తనపై దాడికి యత్నించి శ్యాంనాయక్పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.



# నిషేధిత గడ్డిమందు పట్టివేత

**ఆసిఫాబాద్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గడ్డి మందును గురువారం టాస్కోఫర్స్ పోలీసులు పట్టుకు న్నారు. టాస్కోఫర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం ఆసిఫాబాద్ పోలిస్ స్టేషన్ పరిధిలోని సాలెగూడ గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా మహారాష్ట్ర నుంచి అనుమానాస్పదంగా వస్తున్న రింగన్ గూడ. చిర్రకుంట కు చెందినతొడసం కాంతారావు, ఆత్రం చందు, ఆత్రం శ్రీరాం, తలండి చందులను తనిఖీ చేయగా ప్రభుత్వం నిషేధిత 20 లీటర్ల గడ్డి మందు లభ్యమైంది. గడ్డి మందు స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

### స్వాతంత్ర్య వేడుకలు
# ఘనంగా నిర్వహించాలి

**మందమర్రి, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఏరియాలో నిర్వహించు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఘనంగా నిర్వహించాలని ఏరియా జిఎం జి దేవేందర్ సూచించారు. గురువారం జిఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, జిఎం కార్యాలయంలో నిర్వహించే వేడుకలకు సంబంధించిన పనులను సంబంధిత అధికారులు సమర్ధవంతంగా పూర్తి చేయాలని, ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని సూచించారు. వేడుకల్లో భాగంగా



సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉద్యోగులకు సన్మానాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు అధికారులు, ఉద్యోగులు యూనియన్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సివిల్ డిజిఎం రాము, వర్క్ షాప్ డిజిఎం దూప్ సింగ్, ఐఈడీ ఎస్ఈ కిరణ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# రూ.1.50 లక్షల ఎల్ఓసి అందజేత

**కాగజ్నగర్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

కాగజ్నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో దహెగాం మండలం ఇట్యాల గ్రామానికి చెందిన వశాక విఠల్ కి హైదరాబాద్లోని ప్రఖ్యాత నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసమై సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 1.50 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ ను సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు చొరవ తీసుకుని మంజూరు చేయించారు. దానికి సంబంధించిన ఎల్ఓసి లెటర్ను సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పేషంట్ కుటుంబ సభ్యులకు గురువారం రోజు అందజేయడం జరిగింది.









## బెల్లంకొండ- అనుపమ రొమాన్స్..

'భైరవం' తర్వాత హీరో బెల్లంకొండ శ్రీనివాస్ అప్ కమింగ్ ఫిల్మ్ 'కిష్కింధపురి' నుంచి అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు మేకర్స్. మూవీలోని ఫస్ట్ సింగిల్ "ఉండిపోవే నాతోనే" పాటను విడుదల చేశారు. రొమాంటిక్ మెలోడీగా రూపొందిన ఈ పాట ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. బెల్లంకొండ శ్రీనివాస్ - అనుపమ పరమేశ్వరన్ కెమిస్ట్రీ బాగా వర్కౌట్ అయిందని ప్రేక్షకులు అనుకుంటున్నారు. సామ్ సి.ఎస్. మరోసారి తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అదరగొట్టారు. ఈ సినిమాకు చైతన్ భరద్వాజ్ సంగీతం అందించగా, సామ్ సి.ఎస్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఒక హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో రొమాంటిక్ సైడ్ కూడా ఉండబోతుందని అర్థమవుతోంది.



## మరో కథ విన్నారా?

కథానాయకుడు రవితేజ త్వరలో 'మాస్ జాతర'తో థియేటర్లలో సందడి చేయనున్నారు. మరోవైపు కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. దీంతో పాటు 'మ్యాడ్' ఫేమ్ కల్యాణ్ శంకర్ చెప్పిన కథకు పచ్చజెండా ఊపినట్లు వార్తలొచ్చాయి. కాగా, ఇప్పుడాయన మరో ప్రాజెక్ట్ విషయమై కన్నడ దర్శకుడు ఎ.పి.అర్జున్‌తో చర్చలు చేస్తున్నట్లు సమాచారం. ఈ కథాలోచన నచ్చడంతో దీనిపై రవితేజ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఓ ప్రముఖ కన్నడ నిర్మాణ సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించే అవకాశముంది. దర్శకుడు అర్జున్ కన్నడలో 'అద్దూరి' చిత్రంతో విజయాన్ని అందుకున్నారు. గతేడాది 'మార్టిన్' అనే సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించారు.

## వార్ 2 ని ప్రమోట్ చేయడానికి కియారా తప్ప ఏం లేదా..?

హాలీవుడ్‌లో కొత్త టెక్నాలజీలతో ఫిల్మ్ మేకింగ్ లో ఎన్నో అద్భుతాలు చేస్తుంది. ముఖ్యంగా ఇందులో CGI, AIలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇప్పుడు ఆ టెక్నాలజీలు బాలీవుడ్ కి కూడా అంటుకున్నాయి. చాలా మంది తమ పనిని వేగవంతం చేయడానికి, సినిమా క్వాలిటీ కోసం ఈ పద్ధతులను అనుసరిస్తున్నారు.అయితే, కొన్నిసార్లు ఈ టెక్నాలజీలు ఒరిజినల్ షాట్స్‌కు ప్రత్యామ్నాయంగా కూడా ఉపయోగపడతాయి. ఇటీవల, 'వార్ 2' సినిమా ప్రమోషనల్ టీజర్‌లో కియారా అద్వానీ ఒక బికినీ షాట్‌పై చాలా మందికి అనుమానాలు వచ్చాయి. ఈ షాట్ నిజంగా చిత్రీకరించిందా లేక కంప్యూటర్ గ్రాఫిక్స్ (CGI) వాడారా అని అనుకున్నారు. దీనిపై సోషల్ మీడియాలో చాలా చర్చ జరిగింది.తాజాగా, 'వార్ 2' చిత్ర బృందం ఈ అనుమానాలను క్లారిఫై చేస్తూ ఒక 'బిహైండ్ ది సీన్స్' (BTS) వీడియోని విడుదల చేసింది. ఈ వీడియోలో, కియారా ఈ షాట్ కోసం ఎలా రెడీ అయ్యింది, ఎలా షూట్ చేశారన్నది స్పష్టంగా చూపించారు. దీనితో, ఆ బికినీ షాట్ CGI కాదని, నిజంగానే చిత్రీకరించారని అందరికీ క్లారిటీ వచ్చింది. ఈ BTS వీడియో చూసిన తర్వాత, కియారా ఈ షాట్ కోసం ఎంత కష్టపడిందో తెలుస్తోంది. ఈ షాట్ మొదట టీజర్ వచ్చినప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆ తర్వాత, ఈ BTS వీడియోతో మరింత మంది దీని గురించి చర్చించుకుంటున్నారు.అసలు ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న 'వార్ 2' సినిమాలో హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ వంటి ఇద్దరు అగ్ర నటులు ఉన్నా సినిమా ప్రచారంలో కియారా అద్వానీ ఆ ఒక్క బికినీ షాట్ ఫుల్ ఫేమస్ అయ్యింది. మొదట అందరి దృష్టి హృతిక్, జూనియర్ ఎన్టీఆర్ కాంబినేషన్‌పై ఉండగా, కియారా గ్లామరస్ బీచ్ లుక్ మెయిన్ అట్రాక్షన్ గా మారింది. ప్రస్తుతం సినిమా మార్కెటింగ్‌లో కియారా బీచ్ సీన్ కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఇది సినిమా ప్రామోషన్స్ కి చాలా ప్లస్ అయిందనే చెప్పాలి. కియారా వైరల్ మూమెంట్ తో సినిమాకు కావాల్సిన పబ్లిసిటీని భారీగా అందుతోంది. ఈ సినిమా విడుదల తర్వాత హై-స్టేక్స్ యాక్షన్ థ్రిల్లర్ సినిమాలలో కియారా పాత్ర, ఆమెపై ఉన్న అభిప్రాయం పూర్తిగా మారిపోతుంది. అయితే ఇద్దరు స్టార్ హీరోలను వెనక్కి నెడుతూ కియారా ఈ సినిమాకి ఫుల్ బజ్ తెచ్చి పెడుతోంది.



## మినీ స్కర్ట్‌లో నికీషా పటేల్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కొమరం పులి హీరోయిన్ నికీషా పటేల్ నెట్టింట తరచూ గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.35 ఏళ్ల వయసులోనూ తన గ్లామరస్ లుక్స్ నెటిజన్లను ఫిదా చేస్తోంది ఈ బ్యూటీ. మినీ స్కర్ట్ లో నికీషా స్టన్నింగ్ ఫొటోజులు సోషల్ మీడియాను హీటెక్కించాయి. నికీషా 2010లో పవన్ కళ్యాణ్ నటించిన కొమరం పులి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది.ఆ తర్వాత తెలుగు, తమిళం , కన్నడ, మలయాళంలో పలు సినిమాల్లో నటించి మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. నటనతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టీవ్ గా ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. ఇన్ స్టాగ్రామ్ లో ఈమెకు 500k ఫాలోవర్లు ఉన్నారు.నటనతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టీవ్ గా ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. ఇన్ స్టాగ్రామ్ లో ఈమెకు 500k ఫాలోవర్లు ఉన్నారు.తొలి సినిమా 'కొమరం పులి' తర్వాత కన్నడలో 'నరసింహ' మూవీతో ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాలో నికిషా నటనకు విమర్శకులు, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు దక్కాయి.తెలుగులో 'ఓం 3డీ', కొమరం పులి, అరకు రోడ్డులో, గుంటూరు టాకీస్ సినిమాల్లో మెరిసింది ఈ బ్యూటీ.



# వేయని రోడ్డుకు బిల్లు.. ఖజానాకు చిల్లు

- చేయని పనికి రూ.7లక్షలు మంజూరు
- సీసీ రోడ్డు వేయకుండానే బిల్లు మంజూరు
- ముథోల్ మండలం ఎడ్‌బిడ్‌లో మాయాజాలం
- హుటాహుటిన పనులు ప్రారంభం
- కలెక్టర్ ఆదేశాలతో పనుల నిలిపి వేత
- నకిలీ బిల్లుల వ్యవహారంలో ఏఈపై వేటు
- ఉత్తర్వులు జారీచేసిన కలెక్టర్ అభిలాష అభినవ్

**ముథోల్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**

ఎక్కడైనా ప్రభుత్వ నిధులతో చేసే అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత బిల్లులు మంజూరు చేయడం జరుగుతుంది. అయితే సిసి రోడ్లు వేయకుండా బిల్లు మంజూరు చేసిన వైనం ముథోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకెళ్తే.. ముథోల్ మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 7 లక్షల రుపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ఈ సిసి రోడ్డు గ్రామంలో రావుల సాయిరెడ్డి ఇంటి నుండి భూషణ్ రెడ్డి ఇంటి వరకు మార్చి నెలలో నిర్మించాలి. అయితే సిసి రోడ్డు నిర్మించు కుండానే ఏకంగా పంచాయతీ రాజ్ అధికారులు సిసి రోడ్డు పూర్తి అయిన్నట్లు మార్చి 30వ తేదీ న ఆన్లైన్ లో పొందుపర్చారు. దీంతో బిల్లు 697287 రుపాయలు మంజూరు చేశారు. సిసి రోడ్డు నిర్మించకుండా అధికారులు బిల్లులు మంజూరు చేయటం పై పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ వ్యవహారం బయటకు పోక్కటంతో అధికార పార్టీ నాయకులు సరిదిద్దుకుంటున్న పనిలో నిమగ్నమయ్యారు. దీంతో సిసి రోడ్ కు సంబంధించిన మెటీరియల్ బుధవారం రాత్రి డంపు చేశారు. తాజాగా గురువారం రోజు సిసి రోడ్డు వేయడానికి రోడ్డును చదును చేస్తుండగా బయటపడటంతో పంచాయతీరాజ్ అధికారులు ఆపివేశారు. ప్రభుత్వ నిబంధనలను పాటించాల్సిన అధికారులే తుంగలో తొక్కడం కాకుండా మళ్లీ కప్పిపుచ్చుకోవటం ప్రయత్నం చేయటం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ వ్యవహారం బయటపడకుంటే ప్రభుత్వ బిల్లు స్వాహా చేసేవరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**సర్పంచులు, కాంట్రాక్టర్లు ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేసి సంవత్సరాలు గడిచిపోతున్నా బిల్లులు రాక లబోదిబోమంటున్నారు. కొందరు అప్పులు చేసి బిల్లులు రాక ఆత్మహత్యలు సైతం చేసుకుంటున్నారు. అయితే ముథోల్ మండలం ఎడిడ్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరైన సీసీ రోడ్డు వేయకుండా బిల్లు మంజూరు చేసిన వైనం చర్చనీయాంశమైంది. పంచాయతీరాజ్ శాఖ ఏఈ తీరుపై సర్వత్రా విమర్శలున్నాయి.**



## కలెక్టర్ ఆదేశాలతో ఆగిన సీసీరోడ్డు పనులు

ముథోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో జరుగుతున్న సీసీరోడ్డు పనులను తక్షణమే ఆపాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఎంపీడీఓ శివ కుమార్‌ను ఆదేశించారు. ఎడ్‌బిడ్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.7 లక్షలు సిసి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే సిసి రోడ్డు నిర్మించుకుండా బిల్లును పంచాయతీ రాజ్ అధికారులు ఆన్లైన్ లో పొందుపరిచారు. ఈ విషయం గురువారం మీడియా ద్వారా బయటకు పొక్కింది. దీంతో సీసీరోడ్డు పనులను గుత్తేదారు గురువారం ప్రారంభించారు. అయితే వెంటనే పంచాయతీ రాజ్ అధికారులు పనులను ఆపివేశారు. దీంతో గుత్తేదారు సీసీరోడ్లు పనులను మళ్ళీ ప్రారంభించారు. ఈ విషయం కలెక్టర్ కు దృష్టికి వెళ్ళిన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న ఎంపీడీఓ హుటాహుటిన గ్రామానికి వెళ్లి లగురువారం సాయంత్రం సీసీరోడ్డు పనులను నిలిపివేశారు. కలెక్టర్ ఆదేశాలతో సీసీరోడ్డు పనులను ఆపినట్లు ఎంపీడీఓ తెలిపారు.



## నకిలీ బిల్లుల వ్యవహారంలో ఏఈ సస్పెన్షన్ వేటు

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ముథోల్ మండలంలోని ఎడ్‌బిడ్ పీఆర్ పనుల్లో నకిలీ బిల్లుల వ్యవహారం వెలుగులోకి రావడంతో అక్కడి అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) సురేందర్‌ను సస్పెండ్ చేసినట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ వ్యవహారం తమ దృష్టికి వచ్చాక తదుపరి విచారణకు ఆదేశించినట్లు కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నకిలీ బిల్లుల వ్యవహారం నిజమేనని తేలినందున ఆయను సస్పెండ్ చేయడం జరిగిందని చెప్పారు. ఉద్యోగులు చట్టవిరుద్ధంగా వ్యవహరించకూడదని, భవిష్యత్ లో ఇటువంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఉద్యోగులందరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

## కాంగ్రెస్ గ్రూప్ తగాదాలతో రచ్చకెక్కిన రోడ్డు వివాదం?



కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ తగాదాలతో ఎడ్ బిడ్ సిసి రోడ్డు వ్యవహారం బయటకు పోక్కిన్నట్లు స్థానికంగా ప్రచారం జోరందుకుంది. ముథోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.7 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ఈ రోడ్డు నిర్మాణం చెప్పట్టిన తర్వాత బిల్లును ఆన్‌లైన్‌లో పొందుపరచాలి. అయితే సంబంధింత పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఇవన్నీ పట్టించుకోకుండా సిసి రోడ్ నిర్మాణమైనట్లు ఆన్‌లైన్‌లో బిల్లులు పొందుపరిచారు. గుత్తేదారు అధికార పార్టీకి చెందిన నాయకుడు కావటం గమనార్హం. ఈ వ్యవహారం గ్రామంలో పలువురు నాయకులకు తెలిసింది. అయితే ఈ సమాచారం ముందుగా అధికార పార్టీలోని ఓ నాయకుడు ద్వారా బయటకు పోక్కినట్లు స్థానికంగా ప్రచారం ఊపు అందుకుంది. ఈవిషయం గ్రామంలో ఉన్న వేరే పార్టీ నాయకులకు తెలిసింది. అయితే ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి సంవత్సరం చెప్పట్టుతున్న సి సి రోడ్డు పనుల బిల్లు లు ఆలస్యంగా వస్తున్నాయి. దీంతో బిల్లు ఆన్లైన్ లో పొందుపరిచిన తర్వాత చేద్దామన్న ఉద్దేశంతో ఈ పనులు చేయలేదని తెలుస్తోంది. ఆలస్యం జరగటం తో పాటు తమ పార్టీలో గ్రూప్ తగలతోనే ఈ విషయం బయటకు పోక్కిందని పలువురు అంటున్నారు. ఏది ఏమైనా ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది.

## పనులు చేయకుండా బిల్లులు తీసుకునే వారిపై చర్యలు తీసుకోవాలి..



సీసీరోడ్డు పనులు చేయకుండా బిల్లులు తీసుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు కొందరు ప్రొసీడింగ్ లు తీసుకొని, పనులు చేయకుండా సంబంధిత అధికారుల సహాయంతో బిల్లులు ఆన్లైన్ చేసుకున్నారని ఆరోపించారు. ముథోల్ మండలం లోని ఎడ్ బిడ్ గ్రామంలో అధికార పార్టీ నాయకులు సి సి రోడ్డు పనులు చేయకుండా బిల్లులు మంజూరు చెహించుకోవడం అవినీతికి పాల్పడడమే అని ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పనులు చేయకుండా బిల్లులు మంజూరు చేయించుకున్న నాయకులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక ముథోల్ మండలమే కాకుండా పలు గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు, కొందరు ఇటువంటి వాటికి పాల్పడుతున్నారని అన్నారు. ఉపాధి హామీ సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణంల పై పూర్తి విచారణ జరపాలని కోరారు.

# చెరువుకు చేరని చేప.!

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

కుల వృత్తులకు ప్రోత్సాహం అందించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఉపాధి లేకుండా పోతున్నది. మత్స్యకారులు ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేస్తోంది.. చెరువులు, కుంటల్లో పెంచి వాటి ద్వారాత మత్స్య కారులు ఉపాధి పొందాలనేది ప్రభుత్వ లక్ష్యం.. అయితే లక్ష్యం ఉన్నతంగానే ఉన్నా.. అమలులో ఏర్పడుతున్న జాప్యం మత్స్యకారుల పాలిట శాపంగా మారుతోంది. వర్షాకాలం సీజన్ దాదాపు ముగిసే సమయానికి ప్రభుత్వం ఉచిత చేపపిల్లలు అందిస్తుండటంతో అవి సరైన సైజు పెరగక మత్స్యకారులు నష్టపోతున్నారు. సకాలంలో అందిస్తే ఉప యోగకరంగా మత్స్యకారులు అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నారు.. గత ప్రభుత్వం కులవృత్తుల ప్రోత్సాహానికి చేయూతనందించి వారికి అండగా నిలిచింది. గొల్ల, కుర్మలకు 75 శాతం సబ్సిడీపై గొర్రెలు, మత్స్య కారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసింది. ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొర్రెల పంపిణీ నిలిచి పోగా, చేప పిల్లలు పంపిణీ ప్రశ్నార్థకంగా మారింది. ఏటా వాన కాలంలో చెరువులు, ప్రాజెక్టుల్లో నీరు చేరిన తర్వాత



మత్స్య కారులకు చేప పిల్లలను పంపిణీ చేయాల్సి ఉండగా.. సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా నిర్ణయం తీసుకోలేదు. చెరువులు, ప్రాజెక్టుల్లో నీరు చేరిన తర్వాత చేప పిల్లలను వదిలితే పిల్లలు పెరిగి ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. జాప్యం కారణంగా నీరు వనరుల్లో నీరు ఎండిపోవడం కారణంగా పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. దీంతో మత్స్యకారులు ఉపాధి కోల్పోయే ప్ర మాదం నెలకున్నది.

**గతేడాది అంతంత మాత్రమే..**

జిల్లాలో 95 మత్స్యకార సహకార సంఘాలు ఉండగా.. వీటిలో 4,500 మంది సభ్యులు ఉన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నీలి విప్లవం లో భాగంగా ఉచితంగా పంపిణీ చేసిన చేప పిల్లల ఫలితంగా వీరికి ఉపాధి లభించింది. రెండేళ్ల కిందట బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాలో 224 చెరువుల్లో 1.23 కోట్ల చేప పిల్లలను వదిలింది. జిల్లాలోని సాత్నాల, మత్తడి ప్రాజెక్టులతో పాటు చెరువుల్లో వేసిన చేప పిల్లలు బాగా పెరిగాయి. సకాలంలో పిల్లలు పంపిణీ చేయడంతోపాటు మ త్స్యకారులు చేపలు పట్టడానికి వలలు, ఇతర సామగ్రి, మార్కెటింగ్ కోసం ఫోర్, టూ వీల్లర్ వాహనాలను పంపిణీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేప పిల్లల పంపిణీ నీరుగారుతోంది. గతేడాది జిల్లా వ్యాప్తంగా 120 చెరువుల్లో 44 లక్షల చేప పిల్లలను వదిలినట్లు మత్స్యశాఖ అధికారులు తెలిపారు. వానకాలం సీజన్ అయిపోయిన తర్వాత పిల్లలను వదలడంతో నీటి వనరుల్లో నీరు ఎండిపోయి చేప పిల్లలు ఎదగకుండా పోయాయి. దీంతో మత్స్యకారుల ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపింది. గతేడాది చేప పిల్లల పంపిణీ జాప్యం కావడంతో మత్స్యకారులు తమ సొంత డబ్బులతో కొనుగోలు చేశారు. గతేడాది ప్రభుత్వం సగం చెరువుల్లో మాత్రమే చేప పిల్లలను వదలగా.. ఈ ఏడాది ఎలాంటి ఆదేశాలు రాలేదని మత్స్యశాఖ అధికారులు తెలిపారు. ప్రభుత్వం చేప పిల్లలను సకాలంలో పంపిణీ చేస్తేనే ఉపాధి లభిస్తుందని వారు అంటున్నారు.

**సగం పిల్లలు కూడా పంపిణీ చేయలేదు..**

తాంసి మండలంలోని వడ్డాడి మత్త డి ప్రాజెక్టులో ఐదు గ్రామా లకు చెందిన 250 మంది మత్స్యకారులం చేపలు పడు తూ ఉపాధి పొందుతాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 4.84 లక్షల చేప పిల్లలను పంపిణీ చేశారు. దీంతో మా ఉపాధి ఎంతో మెరుగు పడింది. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం 2.40 లక్షల పిల్లలను మాత్రమే సరఫ రా చేసింది. చేపపిల్లల రవాణాలో నిర్లక్ష్యం ఫలితంగా 80 వేలు చనిపో యాయి. అక్టోబర్ 25న పంపిణీ చేయడం తో పిల్లల ఎదుగుదల సరిగా లేక ఉపాధి నష్టపోయాం. ప్రభుత్వం స్పందించి నాణ్య మైన చేప పిల్లలను సకాలం లో పంపిణీ చేసి ఉపాధి కల్పించాలని కోరుతున్నారు.



# ఆదివాసీలపై అటవీశాఖ దౌర్జన్యాలు ఆపాలి

## రాజ్ గొండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపురావు

**ఆదిలాబాద్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)** అటవీ భూముల్లో అభివృద్ధి పేరుతో ఆదివాసీలపై అటవీ శాఖ దౌర్జన్యాలను ఆపాలని మాజీ ఎంపీ, రాజ్ గొండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపురావు అన్నా రు. మిగితా ఆదివాసీ సంఘాల మాదిరిగా రాజ్ గొండ్ సేవ సమితి లొల్లిలు సృష్టించేది కాదని, దబునులు వాసులు చేసేది కాదన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తన స్వగృహంలో జిల్లాలోని ఆయా మండల అధ్యక్ష కార్యదర్శులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోయం బాపురావు మాట్లాడుతూ... ఆదివాసుల సమస్యలను పరిష్కరించడానికి, వారి అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు తానూ రాజ్ గొండ్ సేవ సమితిలో చేరరాన ని వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలో ఆదివాసుల సమస్యలు అన్నిటిని ప్రభుత్వానికి వివరించానని రాబోయే రోజుల్లో ప్రతి ఆదివాసీ గూడ లకు రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని తెలిపారు. తానూ తన జాతి ఉపయోగం కోసమే పని చేస్తానని, తనకు ఏ పదవి లేనప్పటికీ బోథ్ నియోజకవర్గంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పొలం బాట లో రైతులకు ఉపయోగ పడే గ్రావెల్ రోడ్లను మంజూరు చేయించానన్నారు. బీజేపీ ప్రభు త్వం మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసులపై దౌర్జన్యాలు చేస్తుందని దీనికి రాబోయే రోజు ల్లో ఆదివాసులే గుణపాఠం చెబుతారన్నా రు. బీజేపీ సర్కార్ అమాయక ఆదివాసీ జనాన్ని ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉం చుతుందని ఆరోపించారు. ఆదివాసులకు అన్యాయంగా ఉన్న జిఓ 49ను నిలిపేందుకు తాను, రాష్ట్రపతి ముర్ము, గవర్నర్, ఆయా కేంద్ర రాష్ట్ర మంత్రులకు వినతి పత్రాలను అందజేశానని గుర్తు చేశారు. ఐటీడీఏ లో ప్రత్యేకంగా ఆదివాసీ లకు ఉద్యోగాలు కల్పించాలని, అటవీ ప్రాంతంలో ఉండే ఆదివాసీ గూడాల్లో మెరుగైన రోడ్లు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 130 రాయి సెంటర్లకు నూతన భవన నిర్మాణాలకు గాను ఒక్కో దానికి రూ. 15 లక్షల చొప్పున నిధులు, గిరి పథకం పకడ్బందీగా అమలు, పెర్సపేన్ ఆల య అభివృద్ధి లాంటి విషయాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించానని, సాను కూలంగా స్పందించి త్వరలోనే అమలు చేసే దిశగా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారన్నారు. వచ్చే 09వ తేదీన ఆసిఫాబాద్ జిల్లా కేంద్రములో రాజ్ గొండ్ సేవ సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ సభ నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రతి ఒక్క ఆదివాసీ బిడ్డ హాజరై జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సెడ్మకి ఆనంద్ రావు ఉపాధ్యక్షులు ఉయక లక్ష్మన్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావ్, జైరాం ఆడే, భీంరావ్, ఆత్రం గంగారాం, ఆయా మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యక్రమాలు
# విద్యార్థులకు అందాలి
### జిల్లా పరిశీలకులు శ్రీనివాస చారి

**మంచిర్యాల, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర ప్రభుత్వము విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని విద్యార్థులకు సరైన సమయంలో చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా పరిశీలకులు, తెలంగాణ మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివా స చారి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేం ద్రంలోని డీసీఈబీ కార్యాలయంలో డీఈఓ యాదయ్యతో కలిసి అన్ని మండలాల ఎంఈఓలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. డీఈఓ యాద య్య మాట్లాడుతూ ఎంఈఓలు రోజుకు రెండు పాఠశాలలు తప్పనిసరిగా సందర్శించాలని, నాణ్యమైన బోధన, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల విద్యాధికారులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండ్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాదుల విధుల బహిష్కరణ



**ఆసిఫాబాద్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)** న్యాయవాది నారా హరిపై కొంతమంది దాడి చేయ డానికి గురువారం న్యాయ వాదులు బార్ అసోసియేషన్ పిలుపుమేరకు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్, సిర్పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాపర్తి రవీందర్, శ్రీనివాస్ మాట్లాడుతూ నరహరి కోర్టు విధులు ముగించుకొని ఇంటికి వెళుతున్న సమయంలో రెబ్బెన మం డలం నంబాల సమీపంలో కొంతమంది దుం డగులు ఆయనపై దాడికి పాల్పడడం దారుణం అన్నారు. నరహరిపై దాడి జరిగిన అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ప్పటికీ కేసు నమోదు చేయలేదు. న్యాయవాదులపై దాడులు జరుగుతున్నప్పటికీ ప్రొటెక్ష న్ యాక్ట్ తేవడంలో కౌన్సిల్ నిర్లక్ష్యం చేస్తుందని ఇప్పటికైనా లాయర్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు టి సురేష్, సతీష్ బాబు, ముక్తా సురేష్ ,రహీస్ హైమద్, కిషోర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందాలి : ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో అనేక పథకాలను అమలు చేస్తున్నదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఏ ప్రభుత్వాలు ఏర్పడిన ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తాయని పేర్కొన్నారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్,కలెక్టర్ రాజర్షిషా చేతుల మీదుగా 550 మందికి ఆహార భద్రత కారులు పంపిణీ చేశారు. ఆదిలాబాద్ రూరల్, మావల,అర్బన్ మండలా లకు చెందిన అర్హులైన లబ్ధి దారులకు ఈ కార్డులను అందజేశారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారు లకు ప్రభుత్వాలు ఇస్తున్న బియ్యాన్ని సద్వినియోగం చేసు కోవాలని.. బయట వారికి అమ్మవద్దని సూచించారు.



## సరస్వతి కెనాల్‌కు నీటిని
# విడుదల చేసిన ఎమ్మెల్యే

**నిర్మల్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)** శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ సరస్వతి కాలువ ద్వారా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దిగువకు నీటిని గురువారం విడుదల చేశారు. అంతకు ముందు ప్రాజెక్టు వద్ద శ్రీరాంసాగర్‌లో నీటికి ప్రత్యేక పూజలు నిర్వహించి 800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. సరస్వతి కెనాల్ పరివాహక ప్రాంత రైతులు నీటిని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు గంగారెడ్డి, చిన్నయ్య, నాయకులు సరికెల గంగన్న, హరీష్ రెడ్డి, అడ్వాల రమేష్, రాజేశ్వర్, ముత్యం రెడ్డి, రమేష్ రెడ్డి, సర్వారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సాగర్, అశోక్, జీవన్ రెడ్డి, నవీన్, నరేష్, ఇరిగేషన్ ఈఈ అనిల్, డిఈ నరేష్, ఏఈ పాల్గొన్నారు.

## పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**బెజ్జూర్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)** బెజ్జూర్ మండలంలోని బొగుడగూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మేరీమాత ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవ మిషనరీలు మారుమూల ప్రాంతాలలో విద్యాభివృద్ధికి తోడ్పడడం సంతోషకరమైన విషయమని తెలిపారు. ఈ పాఠశాల మూడు పువ్వులు ఆరుకాయలుగా అభివృద్ధి చెంది హై స్కూల్‌గా అవతరించాలని అభిలషించారు.



# నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించాలి

## ప్రమాదాలు లేని జిల్లాగా ఉంచాలి - ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) మధుసూదన్




**మంచిర్యాల, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)** విద్యుత్ ప్రమాదాలు జరుగని జిల్లాగా మంచిర్యాలను ఉంచాలని, ప్రజలకు, రైతులకు నిరం తరం నాణ్యమైన విద్యుత్ అందించాలని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) మధుసూదన్ కోరారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లాలోని విద్యుత్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎన్పీడీసీఎల్ సీఈ (ఆపరేషన్) అశోక్‌తో కలిసి మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలనీ, ఏదైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. వర్షాకాలంలో కరెంటుతో ప్రజలు అప్రమత్తంగా ఉండేటట్లు అవగాహన కల్పించాలని, జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. సిబ్బంది గ్రామాలలోకి వెళ్లి పల్లెబాట, పొలంబాట, పట్నం బాట నిర్వహించి ప్రజలకు విద్యుత్ ప్రమాదాల విషయంలో అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు వ్యవసాయ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. ప్రమాదకరంగ ఉన్న విద్యుత్ లైన్‌లో లోపాలు, పొట్టి పోల్స్, లూస్ లైన్స్, వంగిన పోల్స్, ఎత్తు తక్కువ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ గద్దెలను గుర్తించి సరిచేయాలన్నారు. అనంతరం డివిజన్ల వారిగా విద్యుత్ సమస్యలు, ప్రమాదాలు, పురోగతిపై చర్చించారు. ఈ సమీక్షలో విద్యుత్ శాఖ జిల్లా ఎస్ఈ ఉత్తమ్ జాడే, డీఈలు శైసర్, రాజన్న, ఎస్ఏఓ రాజేశం, ఏడీఈలు, ఏఈలు, ఏఏఓలు, సబ్ ఇంజనీర్స్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.త

# ఆదిమ గిరిజన రైతులకు ఐటిడిఏ ద్వారా ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ



**ఆసిఫాబాద్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)** కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదిమ గిరిజన రైతులు తోటి, కొలాంలకు ఉచితంగా కూరగాయ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కోవా లక్ష్మీ , ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీమతి కుష్బూ గుప్తా, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి పాల్గొని రైతులకు పది రకాలతో కూడిన కూరగాయలు విత్తనాల మినీ కిట్ లను అందించారు. ఉమ్మడి జిల్లాలో 500 మంది ఆదిమ గిరిజన రైతులకు ఈ కూరగాయలు విత్తనాలు ఇవ్వనున్నట్లు ప్రాజెక్టు అధికారి తెలిపారు. స్థానిక శాసన సభ్యురాలు మాట్లాడుతూ ఈ కూరగాయల విత్తనాలు సాగు చేసి వినియోగించుకోవాలని, తద్వారా పోషక విలువలతో కూడినటువంటి ఆహారాన్ని తీసుకోవటం వీలవుతుందన్నారు.కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని రమాదేవి, ఐటిడిఏ హార్టికల్చర్ అధికారి సందీప్, తీర్యాణి, ఆసిఫాబాద్ కెరమెరి, సిర్పూర్ యు మండలాల ఆదిమ గిరిజన రైతులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డిని
# కలిసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఢిల్లీలోని ఆయన నివాసంలో గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కలిశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బిసిలకు 42%రిజర్వేషన్లు ఆమోదం కోరుతూ నిర్వహించిన పోరుబాట ధర్నాలో పాల్గొన్న వెడ్మ భోజ్జు పటేల్ రాష్ట్రానికి చెందిన పలువురు నాయకులతో కలిసి ధర్నా విజయవంతం అయిన సందర్బంగా సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు.

# పసిపిల్లలకు తల్లిపాలు ఆవశ్యకం

### తల్లిపాల వారోత్సవాల ముగింపు - పంచాయతీ కార్యదర్శి ప్రమీల



**ఉట్నూర్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
తల్లి పాలు పసి పిల్లలకు అవశ్యకమని లాంటిదని, ప్రసవం అయిన వెంటనే పిల్లలకు ముర్రుపాలు సాగించాలని శంకర్ గూడ పంచాయతీ కార్యదర్శి ప్రమీల అన్నారు. గురువారం తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని ఇంద్రవెల్లి మండలం శంకర్ గూడ గ్రామంలో తల్లిపాల ఆవశ్యకత, ప్రయోజనాలపై సిడిటిఓ మాస ఉమాదేవి, సూపర్ వైజర్ రేవతి, అంగన్వాడి టీచర్ కుసి వర్తలతో కలిసి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. పసిపిల్లలకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని, తల్లిపాల కారణంగా పిల్లలలో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని, 6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం పై తల్లి పాల ప్రభావం అధికంగా ఉంటుందని, పాలు ఎక్కువగా ఉత్పత్తి కావాలంటే ప్రత్యేకమైన పౌష్టికాహారం తీసుకోవాలని, పిల్లలకు పాలు పట్టే విధానాలపై వివరించారు. పిల్లలకు ఆహారం ఇచ్చే సమయంలో శుభ్రత పాటించాలని తెలిపారు. పిల్లలు, బాలింతలు, గర్భిణులు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సింధుబాయి, భూలక్ష్మి, ఆశా కార్యకర్త గాయబాయి, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ రసాభాస

- బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్
- రేషన్‌కార్డుల పంపిణీలో బీఆర్ఎస్ పథకాలు ప్రస్తావించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి
- అడ్డుకున్న కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యామ్‌నాయక్
- శ్యామ్‌నాయక్‌పై బాటిల్ విసిరిన ఎమ్మెల్యే
- ఆసిఫాబాద్ పట్టణంలో ఘటన





**ఆసిఫాబాద్, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)** కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలను ప్రస్తావిస్తుండగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యాంనాయక్ మధ్యలో కలుగజేసుకుని అడ్డుకో వడంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం జరిగింది. కోపోద్రిక్తురాలైనా కోవ లక్ష్మి వాటర్ బాటిల్‌ను శ్యాం నాయక్ పైకి విసిరింది. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య వాగ్వాదం జరి గింది. ఇరువర్గాల మధ్య అలజడి చెలరేగడంతో పోలీసులు కలగజేసుకొని శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. పంపిణీ కార్యక్రమం నుంచి బయటకు వచ్చిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ అధికార దాహంతో మహిళను అని చూడకుండా శ్యామ్ నాయక్ అవమానపర్చా డని మండిపడ్డారు. రేఖశ్యాం నాయక్ 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో పనిచేసి అవకాశం కల్పించిన కేసీఆర్‌పైనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడిందన్నారు. శ్యాం నాయక్ తన పదవి కాలంలో ఎంతో మంది వాహనదా రులను ఇబ్బందులకు గురి చేశారని, ఈ ప్రాంత ప్రజలు అది మర్చిపోరని చెప్పారు. శ్యాంనాయక్ మీడి యాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రే షన్ కార్డు లు అందించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు రేషన్ కార్డులను అందించడంతోపాటు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే తనపై

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# జిల్లాకు చేరుకున్న బ్యాలెట్ బాక్సుల టీం

### జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు

**మంచిర్యాల, ఆగస్టు 7 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు గుజరాత్ రాష్ట్రంలోని జాంనగర్ కలెక్టర్, ద్వారక జిల్లా (దేవభూమి) కంబలియా డిప్యూటీ కలెక్టర్ లను కలిసి ఆయా జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను సేకరించుకుని బృంద సభ్యులు గురువారం జిల్లాకు చేరుకున్నారని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు 970 బ్యాలెట్ బాక్సులతో దాదాపు 3 వేల 200 కిలోమీటర్లు ప్రయాణించి పోలీసు బందోబస్తుతో బ్యాలెట్ బాక్సులను తీసుకుని వచ్చిన మండల పంచాయతీ అధికారులు అజ్మత్ అలీ, శ్రీపతి బాపు రావు, పంచాయతీ కార్యదర్శి సుమన్, డి పి ఎం



నరేందర్, పోలీస్ సిబ్బందిని అభినందించారు. బ్యాలెట్ బాక్స్ లను నస్పూర్లో గల సి.ఐ.ఎస్.ఎఫ్. క్వాటర్లలో భద్రపరచడం జరిగిందని తెలిపారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి షేక్ సర్దార్ అలీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.